## అధ్యక్షుని అనుమతితో లేవనెత్తిన విషయాలు

# భారత మత్స్యకారులను చంపిన ఇద్దరు నౌకా సిబ్బందిని వెనక్కి పంపడానికి నిరాకరిస్తున్న ఇటాలి

**ప్రతిపక్ష నాయకులు (శ్రీ అరుణ్ జైట్లీ గారు):** ఉపాధ్యక్షా, సర్, ఒక మోసపోయిన దేశంగా ఎంతో ఆవేదనతో, బాధతో, ప్రజలలో ప్రాముఖ్యత గలిగిన విషయాన్ని లేవనెత్త దలిచాను. భారత మత్స్యకారులను చంపిననేరంపై కేరళ రాష్ట్రంలో కోర్టులో విచారింపబడే ఇద్దరు ఇటాలికి చెందిన నౌకా సిబ్బంది, ఇప్పుడు పరారయ్యారు. వారు మనలను మోసం చేసి పరారయ్యారు, అది ఒక దేశం గౌరవ భారత ప్రభుత్వం మీద, భారత సుప్రీం కోర్టు మీద తలపెట్టిన మోసం. మనము కొన్ని దేశాలు ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం చూసాము, కానీ ఇది ఒక ప్రజాస్వామ్య దేశం చేసిన చర్య, అది నిబంధనల ప్రకారం నడిచే దేశంగా చెప్పకోబడే దేశం, మొట్టమొదటిసారిగా అది ఆ దేశం మద్దతుతో చేసిన మోసం, దేశం మద్దతుతో చేసిన అపహరణ. ఇది దేశం మద్దతుతో చేసిన అపహరణ ఎందుకు అయ్యిందంటే, వాళ్ళు మొదట సుప్రీం కోర్టును ఆశ్రయించి వారు క్రిస్మస్ వేడుకలకోసం వారి ఇంటికి వెళ్లాలని అనుమతి కోరారు. మన దేశంలో మానవత్వం కలిగిన న్యాయస్థానాలు ఉండడంతో వారు ఆ అనుమతిని ఇచ్చారు. రెండవది ఇంకా విచిత్రమైనది, వారి ఓటు హక్కును వినియోగించుకొనేందుకుగాను స్వదేశం చేరాలని కోరారు. నాకు తెలిసిన క్రొద్దిపాటి చట్టం ప్రకారం, జైలులో ఉన్నప్పడు అతనికి ఓటు హక్కు ఉండదు. అందువలన, ఒక జైలులో ఉన్న భారత నిందితుడు నేను ఓటు వెయడానికోరకు నన్ను విడిపించండి అని భారత కోర్టును ఆశ్రయిస్తే, దానిని ఎప్పడూ అనుమతించదు. ఇటాలి వాసులకు వారు ప్రపంచములో ఏ ప్రదేశంలో ఉన్నపటికీ – వారు జైలులో కాకుండా బయట ఉంటే  వారికి ఒక సదుపాయం అందుబాటులో ఉన్నది , దానిని నేను ఇటాలి అంతరంగిక మంత్రిత్వశాఖ ఉత్తర్వులనుండి చదివుతాను, విదేశాలలో నివసిస్తున్న ఇటాలి పౌరులు ఓటును వారి ప్రతినిధికి పోస్టు ద్వారా వేసే సదుపాయం ఉన్నది. అంటే వారు తమ ఓటును పోస్టుద్వారా వేసి ఉండవచ్చు. దీనిని చూస్తే ఇదంతా ముందే అనుకొని చేసినట్టు ఉన్నది. ఇది ముందే అనుకొన్నది ఎదుకంటే మీ చట్టం పోస్టు ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని ఇచ్చినపుడు, మీరు భారత కోర్టు ముందు దానికొరకు విదేశ పర్యటన అవసరమని విన్నవించావు, దానికి స్పందిస్తూ ఒక ఆదేశం ద్వారా, అటువంటి ఆదేశం విడుదల చేయాల్సిందే కాదు, దేశ రాజముద్ర పూచీ క్రింద అనుమతిని ఇవ్వడం జరిగాయి. బాధ్యతతో నేను చెప్పగలిగేది ఏమిటంటే, దేశ పూచీని, అది ఇటాలి రాయభారి ఇచ్చినది అయినప్పటికీ, దానిని ఇటాలి ప్రధాన మంత్రి అనుమతితోనే ఇవ్వడం జరిగి ఉండాలి, ఆ దేశ పూచీని సుప్రీం కోర్టుకు

ఇవ్వడం జరిగింది. ఆ దేశం పూచీని ఇచ్చిన తరువాత వారు వారి దేశానికి వెళ్లారు, తదుపరి ఇటాలి ప్రభుత్వం ఇలా అంటున్నది, మాకు మీ పరిదిని గురించిన విబేధం ఉన్నందున, మేము వారిని రమ్మని చెప్పలేము. ఇప్పుడు భారత చట్టం నుండి వారు తప్పించుకొన్నారు.

అయితే, మన పౌరుల విషయంలో అయితే పరిదిని గురించిన విషయాలను కూడా భారత చట్టం క్రింద లేపవచ్చు. 1984 లో భారత దేశంలోజరిగిన సంఘటనలపై యునైటెడ్ స్టేట్స్ కోర్టుల్లో చాలామంది వారి పిటిషన్లను దాఖలు చేసారు. మనము వెళ్లి వాటికి అది మీ పరిదిలో లేదని ఆక్షేపణ చెప్పాలా. ఇక్కడ ఒక దేశం ఇటువంటి పనే మూడవ సారి చేసింది. 1980లలో ఒక ఆయుధాల లావాదేవీలో ఒకరు భారత దేశం నుండి మలేషియా ద్వారా, అర్జెంటీనా చేరి అక్కడ తలదాచుకొన్నారు, అప్పుడు మనము ఏమీ చేయలేక పోయాము. అతి గౌరవనీయుల ప్రయాణం కోసం కొన్న హెలికాప్టర్ల వ్యవహారంలో కూడా మన అధికారులు అక్కడికి చేరి, ఒట్టి చేతులతో తిరిగి వచ్చారు, ఎందుకంటే కొన్ని లంచగొండి వ్యవహారాల్లో ఇటాలి వాసులపైన, భారత వాసులపైన సాక్ష్యాలు ఉన్నాయి, అని వారు అనడం, అంతకంటే ముందుకు పోవడం మన పరిశోధన సంస్థలకు కష్టం అనిపించడం జరిగింది.

ఇది దేశం ప్రేరేపించిన ద్రోహంలో కూడా తీవ్రమైనది, ఇక్కడ భారత చట్టం నుండి నిజంగానె తప్పిపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో మనము ఏమి చేయగలము, సర్? మన దేశం నిస్సహాయ పరిస్తితిలో ఉన్నదా, మనము ఈ విషయంలో ఏమీ చేయజాలమా?

సర్, ఈ మూడు అనుభవాల వెలుగులో నేను చెప్పాలనుకొన్నది ఏమిటంటే, రోమన్లతో వ్యవహరిస్తున్నప్పుడు, రోమన్ల లాగే వ్యవహరించాలి అనే సిద్ధాంతం ప్రకారం వ్యవహరించాలి. వాళ్ళు దౌత్యపరిదిలోని ఒక్క నిబంధనను కూడా అనుసరించనపుడు, భారత దేశం ఇప్పుడు మేము దౌత్య నిబంధనలకు భద్ధులము అనే ఆలోచనను విడచి చర్యలు తీసుకోవాలి.

సర్, నాకు సందేహముగా ఉన్నది – ఇప్పుడు న్యాయ శాఖా మంత్రి ఇక్కడ ఉన్నారుగనుక, నేను ఆయనను ఒక విషయాన్ని పరిలించమని కోరుతున్నాను – ఇటాలి ప్రభుత్వం తరపున ఆ దేశ పూచీని ఇచ్చిన రాయబారికి, ఈ సందర్భంలో దౌత్య గౌరవాలను ఇవ్వవలసిన అవసరం ఏమాత్రం ఉన్నది. ఆయన తనను తాను సుప్రీం కోర్టు పరిదిలో సమర్పించుకొన్నారు. ఒకసారి మీరు దాని పరిదిలోకి వచ్చిన తరువాత దౌత్య గౌరవాలకు అర్హులు కాదు. సర్, రెండవది, 1961లో ఉనికిలోకి వచ్చిన వియన్నా ఒప్పందం మన రాజ్యాంగం వచ్చిన తరువాత వచ్చింది. దానికి మన దేశంలో చట్ట రూపం ఇవ్వడం కోసం మనము మరలా దానికి మనదేహ్సంలో ఆమోదించి ఉంటాము. మన ఏ చట్టమూ మన రాజ్యాంగానికి మించినది కాదు, సుప్రీం కోర్టు కూడా దానికున్న అధికారాలను ఉపయోగించి, అంటే దానికి ఆర్టికల్ 129 క్రింద కోర్టును కించపరిచిన నేరం క్రింద, చర్య తీసుకోవచ్చు. వియన్నా ఒప్పందం భారత

రాజ్యాంగం లోని ఆర్టికల్ 129 ని మించినదికాదు, న్యాయశాఖా మంత్రి కూడా దీనిని పరిశీలించ వచ్చు, రాజ్యాంగం ఉనికిలోకి వచ్చిన తరువాత వచ్చిన అంతర్జాతీయ ఒప్పందాలు, ముఖ్యంగా వియన్నా ఒప్పందం, మన రాజ్యాంగాన్ని అధిగమిస్తుందా. అదీ ఇటాలి ప్రభుత్వం, దాని రాయబారి మన సుప్రీం కోర్టుకు తమను సమర్పించుకోన్నప్పుడు, నాకు అనుమానంగానే ఉన్నది. అందువలన అధ్యక్షా, ఇటువంటిది మూడవ సారి జరిగిన నేపధ్యంలో మనము దౌత్య సున్నితాలకు స్వస్తి చెప్పాల్సిన సమయం ఆసన్నమైనది, అని భావిస్తున్నాను. సర్, చిన్న విషయం గురించే అయినప్పటికీ ఒక ఆసక్తికరమైన వ్యాఖ్య ఉన్నది. అది ఒక గొప్ప పాత్ర సృష్టించినది, మనకు అది ఇప్పుడు గుర్తుకువచ్చే అవకాశం ఉన్నది. ఒకసారి అంటే ఏదో జరిగింది అనుకోవచ్చు. రెండవసారి అంటే అది సందర్భానుకూలంగా జరిగింది అనుకోవచ్చు. మూడవసారి అదే జరిగిందంటే, అది శత్రువుల చర్య అయిఉంటుంది. ఇది ఐయాన్ ఫ్లేమింగ్ యొక్క జేమ్స్ బాండ్ వ్యాఖ్య. ఇప్పుడు దీనిని ఒక శత్రు చర్యగా పరిగణించాలి, వారు ఒకరిని అపహరించారు, వారిని భారత దేశ పరిది నుండి బయటకు తీసుకెళ్ళారు, ఆ తరువాత మీరేలాగైనా చావండి, మేము పట్టించుకోము, అని అంటున్నారు. అందువలన, భారత దేశం ఈ విషయాన్ని నిక్కచ్చిగా పరిశీలించి స్పందించాల్సిన ఆవసరం ఉన్నది.

(ముగిసింది)